నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**శ్రీజ నంబర్-1**

తెలంగాణ యువ ప్యాడ్లర్ అకుల శ్రీజ ఏప్రిల్ 23న విడుదలైన ఐటీటీఎఫ్ ర్యాంకింగ్స్‌లో 38వ ర్యాంకుతో భారత నంబర్-1గా నిలిచింది. మనికబాత్రా 39వ ర్యాంకులో ఉంది.
**శాన్విత:** రువాండాలోని కిగాలిలో వరల్డ్ టూర్ టెన్నిస్ ఐటీఎఫ్ జూనియర్ సర్క్యూట్‌లో ఏప్రిల్ 27న జరిగిన మహిళ డబుల్స్ ఫైనల్లో తెలంగాణ ప్లేయర్ నూకల శాన్విత రెడ్డి-లౌరా చనో వా (చెకోస్లావేకియా) జోడీ స్టెలా జిమోవిచ్, నేహా కృష్ణన్ జోడీపై ఓడి రన్నరప్‌గా నిలిచింది.

nipuna
Every Wednesday Free Supplement
03.
12 జూన్ 2024
పేజీలు 8

# ‘జై బోలో తెలంగాణ’ సినిమాలో కేసీఆర్ రాసిన పాట ఏది?




## గతవారం తరువాయి

**151. శ్రీకృష్ణ కమిటీ నివేదికలోని ప్రతిపాదనలకు సంబంధించి సరైన వాక్యాలను గుర్తించండి.**

ఎ. రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచడం, తెలంగాణ ప్రాంతీయ మండలి ఏర్పాటు చేయడం- దీనికి శ్రీకృష్ణ కమిటీ చివరి ప్రాధాన్యం మాత్రమే ఇస్తున్నామని అభిప్రాయపడింది

బి. యథాతథ స్థితి కొనసాగింపు- దీనికి మొదటి ప్రాధాన్యం అత్యుత్తమ ప్రాధాన్యం అని శ్రీకృష్ణ కమిటీ తన నివేదికలో పేర్కొంది

సి. సీమాంధ్ర, తెలంగాణ విభజన- తెలంగాణకు హైదరాబాద్, సీమాంధ్రకు కొత్త రాజధాని ఏర్పాటు- దీన్ని రెండో ఉత్తమ అవకాశంగా భావిస్తున్నాం అని శ్రీకృష్ణ కమిటీ పేర్కొంది

1) ఎ, బి, సి సరైనవి
2) ఎ, బి సరైనవి, సి సరికాదు
3) బి, సి సరైనవి, ఎ సరికాదు
4) ఎ, బి సరికాదు, సి సరైనది

**152. శ్రీకృష్ణ కమిటీ హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించి ఏ రెండు జిల్లాలను యూటీలో భాగం చేయాలని సూచించింది?**

1) రంగారెడ్డి-మహబూబ్‌నగర్ జిల్లాలోని కొన్ని మండలాలు
2) మెదక్-మహబూబ్‌నగర్ జిల్లాల సరిహద్దుల్లోని కొన్ని మండలాలు
3) నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల సరిహద్దుల్లోని కొన్ని మండలాలు
4) నల్లగొండ-మెదక్ జిల్లాల సరిహద్దుల్లోని కొన్ని మండలాలు

**153. కింది అంశాలను గమనించండి.**

ఎ. శ్రీకృష్ణ కమిటీ నివేదికలో 9 అధ్యాయాలున్నాయి

బి. శ్రీకృష్ణ కమిటీ రాష్ట్ర విభజనపై 8 ప్రతిపాదనలు చేసింది

సి. కమిటీ నివేదికలో 6వ అధ్యాయాన్ని సీల్డ్ కవర్‌లో బహిర్గతం చేయకుండా ప్రభుత్వానికి సమర్పించింది

డి. సీల్డ్ కవర్‌లోని చీకటి అధ్యాయాన్ని బహిర్గతం చేయాలని హైకోర్టులో పిటిషన్ వేసిన వ్యక్తి- పండిట్ నారాయణ రెడ్డి

1) ఎ, డి 2) బి, డి 3) బి, సి 4) ఎ, బి

**154. కింది అంశాలను గమనించండి.**

ఎ. రాష్ట్ర విభజన బిల్లును ఆ రాష్ట్ర అసెంబ్లీ అమోదించిన, తిరస్కరించిన లేదా రాష్ట్ర అసెంబ్లీ వెల్లడించిన అభిప్రాయాలను పార్లమెంట్ పరిగణనలోకి తీసుకోవచ్చు లేదా తీసుకోకపోవచ్చు

బి. ఆర్టికల్ 3 ప్రకారం రాష్ట్ర విభజన బిల్లు ఆమోదం పొందడానికి ‘మూడింట రెండొంతుల మెజారిటీ’ అవసరం

సి. రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ తెలంగాణ ముసాయిదా బిల్లు- 2013ను రాష్ట్ర అభిప్రాయం కోసం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి పంపించారు

డి. తెలంగాణ బిల్లుపై 9072 సవరణ ప్రతిపాదనలు వచ్చాయని స్పీకర్ నాదెండ్ల పేర్కొన్నారు

**పై వాటిలో సరైనవి ఏవి?**

1) ఎ, సి, డి 2) పైవన్నీ సరైనవే
3) బి, డి 4) బి, సి, డి

**155. తెలంగాణ రాష్ట్ర సాధనకు వివిధ దేశాల్లో ప్రారంభమైన సంస్థలను, వాటి స్థాపకుల్లో సరికానిదాన్ని గుర్తించండి?**

1) తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం- కే విశ్వేశ్వర్ రెడ్డి
2) తెలంగాణ ఎన్ఆర్ఐ ఫోరం- వేణుగోపాల్
3) తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సౌతాఫ్రికా- కే సుబ్బారావు
4) మెల్‌బోర్న్ తెలంగాణ ఫోరం- నూకల వెంకటేశ్వర్ రెడ్డి

**156. కింది వాటిని కాలానుక్రమంలో అమర్చండి.**

ఎ. సుశీల్‌కుమార్ షిండే అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం

బి. చిదంబరం అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం

సి. ఆంటోని కమిటీ ఏర్పాటు

డి. జీవోఎం (గ్రూప్ ఆఫ్ మినిస్ట్రీ) ఏర్పాటు

1) బి, సి, డి, ఎ 2) బి, ఎ, సి, డి
3) బి, ఎ, డి, సి 4) ఎ, బి, సి, డి

**157. సుశీల్‌కుమార్ షిండే (2012, డిసెంబర్ 28) అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావేశానికి హాజరైన పార్టీ నాయకుల్లో సరికానిది?**

1) టీఆర్ఎస్- కేసీఆర్, నాయిని నర్సింహారెడ్డి
2) బీజేపీ- జీ కిషన్ రెడ్డి, హరిబాబు
3) టీడీపీ- కడియం శ్రీహరి, యనమల రామకృష్ణుడు
4) సీపీఎం- కే నారాయణ, గుండా మల్లేష్

**158. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**

ఎ. చిదంబరం అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం- తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై రాజకీయ పార్టీల అభిప్రాయం

బి. ప్రణబ్ కమిటీ- రాష్ట్ర విభజనపై సూచనలు, సలహాలు

సి. జీవోఎం (గ్రూప్ ఆఫ్ మినిస్ట్రీ)- విభజన కమిటీ చిదంబరం అధ్యక్షతన

డి. శ్రీకృష్ణ కమిటీ- ఆంధ్రప్రదేశ్‌లో నెలకొన్న పరిస్థితుల అధ్యయనం

1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, సి
3) ఎ, డి 4) ఎ, బి, డి

**159. ఆంటోని కమిటీ నివేదికలోని అంశాల్లో సరైనవి గుర్తించండి.**

ఎ. 10 సంవత్సరాల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని

బి. పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలి

సి. ఆదాయ వనరులు, జలాల పంపిణీ, విద్యకు సంబంధించిన పలు అంశాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన బిల్లులో ప్రస్తావించాలి

డి. ఆంధ్రప్రదేశ్‌కు 5 సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇవ్వాలి

1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి

**160. కింది అంశాల్లో సరైన వాటిని గుర్తించండి.**

ఎ. కేంద్ర హోం శాఖ మంత్రి పీ చిదంబరం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన బిల్లు-2013ను లోక్‌సభలో ప్రవేశ పెట్టాడు

బి. 2013లో లోక్‌సభ, రాజ్యసభల్లో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన బిల్లు ఆమోదం పొందింది

1) ఎ, బి 1) ఎ 2) బి 4) ఏదీకాదు

**161. కింది వాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.**

ఎ. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు- 2013 లోక్‌సభలో ఆమోదం పొందినప్పుడు అప్పటి లోక్‌సభ స్పీకర్- ప్రతిభా పాటిల్

బి. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు- 2013 రాజ్యసభలో ఆమోదం పొందినప్పుడు అప్పటి రాజ్యసభ డిప్యూటీ చైర్మన్- పీజే కురియన్

సి. తెలంగాణ ముసాయిదా బిల్లు-2013ను ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ తిరస్కరించినప్పుడు అప్పటి ఏపీ శాసనసభ స్పీకర్- నాదెండ్ల మనోహర్

డి. 2013లో ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్- భట్టి విక్రమార్క

1) ఎ, బి, సి, డి 2) బి
3) బి, సి, డి 4) ఎ, బి, సి

**162. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు-2013 ఆమోదం పొందిన సమయానికి సంబంధించి సరికానిది?**

1) అప్పటి లోక్‌సభ ప్రతిపక్ష నేత- సుష్మాస్వరాజ్ (బీజేపీ)
2) రాజ్యసభ ప్రతిపక్ష నేత- అరుణ్ జైట్లీ (బీజేపీ)
3) ప్రధానమంత్రి- మన్మోహన్ సింగ్
4) రాజ్యసభ చైర్మన్- పీజే కురియన్

**163. జై బోలో తెలంగాణ సినిమాలోని పాటలు, వాటి రచయితలను జతపర్చండి.**

| | |
|---|---|
| ఎ. పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న... | 1. కేసీఆర్ |
| బి. ఒక పువ్వు ఒక నవ్వు... | 2. నందిని సిధారెడ్డి |
| సి. జై బోలో తెలంగాణ జన గర్జన... | 3. అందెశ్రీ |
| డి. గారడి చేస్తుండ్రు... | 4. గద్దర్ |

1) ఎ-4, బి-3, సి-2, డి-1
2) ఎ-4, బి-1, సి-2, డి-3
3) ఎ-3, బి-2, సి-1, డి-4
4) ఎ-4, బి-2, సి-3, డి-1

**164. కింది వాటిలో సరికాని వాక్యాన్ని గుర్తించండి.**

1) తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం 1999లో అమెరికాలో ఏర్పడింది
2) తెలంగాణ మట్టిమనుషుల వేదిక పాండు రంగారావు ఆధ్వర్యంలో ఏర్పడింది
3) తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ ‘పర్‌స్పెక్టివ్ ఆన్ తెలంగాణ’ అనే పుస్తకాన్ని ప్రచురించింది
4) 2004, జూన్ 7న పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి అప్పటి భారత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ తన ప్రసంగంలో అవసరమైన సంప్రదింపుల ద్వారా సరైన సమయంలో యూపీఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అంశాన్ని చేపడుతుందని అన్నారు

**165. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**

ఎ. తెలంగాణ ప్రగతి వేదిక- రాపోలు ఆనంద భాస్కర్

బి. తెలంగాణ రాష్ట్ర పోరాట సమితి- గాదె ఇన్నయ్య

సి. తెలంగాణ ఎంప్లాయీస్ అండ్ జాబ్ ఆపర్చునిటీస్: డైమెన్షన్స్ ఆఫ్ డిస్క్రిమినేషన్- కేఆర్ ఆమోస్

డి. తెలంగాణ ప్రజాసమితి- భూపతి కృష్ణమూర్తి, ప్రతాప్ కిశోర్

1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, డి 4) ఎ, బి, సి, డి

**166. కింది అంశాల్లో సరికానిది గుర్తించండి.**

1) భూదాన్ పోచంపల్లిలో ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాలను ఆదుకోవడానికి కేసీఆర్ చేసిన కార్యక్రమం- భిక్షాటన
2) 2009లో కేసీఆర్ లోక్‌సభకు మెదక్ నుంచి ప్రాతినిధ్యం వహించాడు
3) 2011లో మిలియన్ మార్చ్ కార్యక్రమానికి పిలుపునిచ్చింది- కేసీఆర్
4) తెలంగాణ రాష్ట్రం ఏర్పడే సమయంలో కేసీఆర్ మహబూబ్‌నగర్ ఎంపీగా ఉన్నాడు

**167. కింది వాటిలో సరైనది గుర్తించండి.**

ఏ. ఎంఐఎం పార్టీ రాయల తెలంగాణ రాష్ట్రానికి మద్దతు ఇచ్చింది

ఆర్. మత తత్వ శక్తులు విజృంభించే అవకాశం ఉందని ఆచరణలో సాధ్యం కాదని శ్రీకృష్ణ కమిటీ అభిప్రాయపడింది

1) ఏ, ఆర్ సరైనవి, ఏ కు ఆర్ సరైన కారణం
2) ఏ సరైనది, ఆర్ సరికాదు
3) ఏ, ఆర్ సరికావు
4) ఏ, ఆర్ సరైనవి, ఏ కు ఆర్ సరైన కారణం కాదు

**168. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014లోని భాగాల్లోని విభజన అంశాలకు సంబంధించి సరికానిది గుర్తించండి.**

1) హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం- 1955 ప్రకారం గ్రేటర్ హైదరాబాద్ ఉన్న ప్రాంతం తెలంగాణకు, ఏపీకి 10 సంవత్సరాల ఉమ్మడి రాజధాని
2) ఉమ్మడి రాష్ట్రానికి ఉన్న గవర్నర్ కొత్తగా ఏర్పడిన రాష్ట్రాలకు 10 సంవత్సరాల పాటు ఉమ్మడి గవర్నర్‌గా ఉంటాడు
3) ఉమ్మడి రాజధాని వాసుల రక్షణ బాధ్యత గవర్నర్‌ది
4) తెలంగాణకు 17 లోక్‌సభ స్థానాల కేటాయింపు

**169. కింది వాటిలో సరికానిది.**

1) 2014, మార్చి 1న ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై రాష్ట్రపతి ఆమోదముద్ర వేశాడు
2) రాష్ట్రపతి ఆమోదంతో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు-2013 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014గా మారింది
3) 2014, మార్చి 2న కేంద్ర హోంశాఖ 2014 జూన్ 2న విభజన తేదీ (అపాయింటెడ్ డే)గా గెజిట్‌లో ప్రకటించింది
4) 2014, జూన్ 2న 25వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది

**170. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014లోని సరైన అంశాలను గుర్తించండి.**

ఎ. 12 భాగాలు బి. 108 సెక్షన్లు

సి. 13 షెడ్యూళ్లు

1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి, సి 4) ఏదీకాదు

**171. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం కింది వాటిలో సరైనవి?**

ఎ. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హైకోర్ట్ ఏర్పడే వరకు రెండు రాష్ట్రాలకు ఉమ్మడి హైకోర్టుగా హైదరాబాద్ హైకోర్టు ఉంటుంది

బి. ప్రస్తుత (2015) తెలంగాణ హైకోర్టును ‘హైకోర్ట్ ఆఫ్ తెలంగాణ’ అని పిలుస్తారు

సి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏర్పాటు చేసే హైకోర్టును ‘హైకోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్’ అని పిలుస్తారు

డి. ఉమ్మడి హైకోర్ట్ న్యాయమూర్తుల జీతభత్యాలు, ఖర్చులు జనాభా ప్రతిపాదికన రెండు రాష్ట్రాలు భరించాలి

1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, సి, డి

**172. 2014లో జరిగిన ఎన్నికల్లో అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలో సరైనది?**

1) టీఆర్ఎస్ 63 ఎమ్మెల్యే, 16 ఎంపీ స్థానాలు గెలుచుకుంది
2) కాంగ్రెస్ 23 ఎమ్మెల్యే, 3 ఎంపీ స్థానాలను గెలుచుకుంది
3) టీడీపీ 15 ఎమ్మెల్యే, 2 ఎంపీ స్థానాలను గెలుచుకుంది
4) ఎంఐఎం 7 ఎమ్మెల్యే, ఒక ఎంపీ స్థానాలను గెలుచుకుంది

**173. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**

ఎ. తెలంగాణ తొలి గవర్నర్- ఈఎస్ఎల్ నరసింహన్

బి. తెలంగాణ రాష్ట్ర తొలి నీటిపారుదల శాఖ మంత్రి- హరీశ్ రావు

సి. తెలంగాణ రాష్ట్ర తొలి ఆర్థిక శాఖ మంత్రి- ఈటల రాజేందర్

డి. తెలంగాణ రాష్ట్ర తొలి హోంశాఖ మంత్రి- మహమూద్ అలీ

1) పైవన్నీ 2) బి, సి, డి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి

**174. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం- 2014 ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి చట్టసభల్లో ప్రాతినిధ్యానికి సంబంధించి సరికానిది గుర్తించండి?**

ఎ. తెలంగాణకు 7 రాజ్యసభ సీట్ల కేటాయింపు

బి. తెలంగాణకు కేటాయించిన 17 లోక్‌సభ స్థానాల్లో ఎస్సీలకు 3, ఎస్టీలకు 2 రిజర్వ్ చేశారు

సి. తెలంగాణ రాష్ట్రంలోని 119 అసెంబ్లీ స్థానాల్లో ఎస్సీలకు 29, ఎస్టీలకు 12 రిజర్వ్ చేశారు

డి. నియోజకవర్గాల డీలిమిటేషన్ ప్రకారం తెలంగాణ శాసనసభ స్థానాలను 119 నుంచి 153 వరకు పెంచాలి

1) బి, సి 2) సి, డి
3) ఎ, బి, డి 4) సి

## సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 151-4, | 152-3, | 153-3, | 154-1, |
| 155-1, | 156-2, | 157-4, | 158-3, |
| 159-4, | 160-4, | 161-3, | 162-4, |
| 163-4, | 164-4, | 165-4, | 166-2, |
| 167-1, | 168-2, | 169-4, | 170-3, |
| 171-4, | 172-4, | 173-4, | 174-4. |

**టి.సురేష్‌కుమార్**
టీఎస్ ఉద్యమ
ఫ్యాకల్టీ
హైదరాబాద్

